




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, నవంబర్ 28, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


## విజయవాడ అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు



విజయవాడ: బుడమేరు వరదతో డ్యామేజ్ అయిన రోడ్లను తిరిగి నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

2లో

## 'అదానీ'పై దుమారం

- జేపీసీతో విచారణకు ప్రతిపక్ష సభ్యుల డిమాండ్
- పార్లమెంటు ఉభయసభల్లో ఆందోళనలు
- ఎలాంటి కార్యకలాపాలు లేకుండానే వాయిదా
- రేషన్ డీలర్లకు మార్జిన్ పెంచే యోచన లేదు
- లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



2లో

## జార్ఖండ్ సీఎంగా నేడు సోరేన్ ప్రమాణం

రాంచీ: జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖుల్లో, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో



2లో

# తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత మూటగట్టుకుంది

- ఆ పార్టీని ఎదుర్కోవడం పెద్ద కష్టమేమీ కాదు.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చీకటి రోజులు
- బీజేపీయే ప్రత్యామ్నాయం.. అధికారంలోకి రావాలి.. మహారాష్ట్రలో విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోండి
- అభివృద్ధి అజెండాతో ప్రజల వద్దకు వెళ్లండి.. రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ/హైదరాబాద్, నవంబరు 27 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెందారని, అదే సమయంలో గత బీఆర్ఎస్ పాలనలోని చీకటి రోజులను వారు మరచిపోలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని తెలంగాణకు చెందిన ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు సూచించారు. బుధవారం పార్లమెంటులో వారు తనను కలిసిన సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, వివిధ అంశాలపై వారితో చర్చించారు. పార్టీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా బీజేపీని అడ్డుకోలిగే శక్తి ఏ పార్టీకి లేదని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీకి ఏ కోశానా గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు లేవని ప్రధాని అన్నారు. తెలంగాణలో కాంగ్రెసను ఎదుర్కోవడం పెద్ద కష్టమేం కాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్ నేతల చేతుల్లో అసైన్డ్



- ధరణిని అడ్డుపెట్టుకొని వేలాది ఎకరాలు ఆక్రమణ
- కాంగ్రెస్ పాలనలో పేదలకు 26 లక్షల ఎకరాలు పంపిణీ
- ప్రస్తుతం వాటి పరిస్థితిపై లెక్కలు తీస్తున్నాం
- అన్యాక్రాంతమైనట్లు తేలితే తిరిగి పేదలకు పంచుతాం
- కులగణన కొందరికి ఇబ్బంది.. అందుకే వ్యతిరేకిస్తున్నారు
- మీడియా చిట్‌చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాల అసైన్డ్ భూములను ఆక్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు 26 లక్షల ఎకరాల భూములు పంచాయని, ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన తర్వాత.. వాటి పరిస్థితి ఏమిటో ఆరా తీస్తున్నట్లు చెప్పారు. అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనట్లు తేలితే, వాటిని తిరిగి అర్హులైన పేదలకు పంచుతామని వెల్లడించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో

2లో



## గవర్నర్‌ను కలిసిన షర్మిల..

విజయవాడ: అదానీ చాలా రాష్ట్రాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. భారత దేశంలో అతని అవినీతిని పట్టుకోలేక పోయారని చెప్పారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ఆయన అధీనంలో ఉన్నాయని విమర్శలు చేశారు. అమెరికా

## లగచర్లలోనూ లెంపలేసుకోండి

- రైతుల నుంచి భూసేకరణను నిలిపివేయండి
- దిలావర్‌పూర్ తరహాలో లగచర్లలో దిగిరావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



2లో

హైదరాబాద్,: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ లో రైతుల దెబ్బకు దిగివచ్చిన సీఎం రేవంత్ లగచర్ల విషయంలోనూ లెంపలేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్లలో అల్లుడు, అదానీ కోసం ఇండస్ట్రియల్ కా రిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలు వెనకి తీసుకోవాలని స్పష్టంచేశారు. అమాయక గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాకునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించి, ఆయా ప్రాంతాల్లో శాంతి

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవిస్?

- పట్టు సడలించి డిప్యూటీ సీఎం పదవికి పరిమితం కానున్న ఏక్‌నాథ్ షిండే
- షిండేతో పాటు మరో డిప్యూటీగా అజిత్ పవార్ !
- ప్రధాని మోదీ, అమిత్ షాల నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్న షిండే
- తుది అంకానికి చేరిన 'మహా' హైడ్రామా
- కేబినెట్ కూర్పుపై నేడు ఢిల్లీలో అమిత్ షాతో షిండే,



ముంబై/థానే: ఎవరికీ మెజారిటీరాని, హంగ్ సందర్భాల్లో కనిపించేంత ఉత్కంఠను

# మాదకద్రవ్యాల అక్రమరవాణాను పూర్తిగా అరికట్టగలము: డా.శంఖబ్రాత బాగ్చి



విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ నగరంలో డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా నగరంలో గల పార్సిల్, కొరియర్, పలు రకాల ఈ–కామెర్స్ సంస్థల ప్రతినిధులతో నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు, ప్రతిష్టాత్మక నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (NCB) అధికారులతో కలిసి ఈ రోజు కో–ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగినది.

నగర పోలీసు కాన్ఫరెన్స్ నందు ప్రతిష్టాత్మక నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (NCB)కు చెందిన అధికారులు మరియు వారి సిబ్బంది, నగర పోలీసు శాఖ ఉన్నతాధికారులతో కలిసి పార్సిల్, కొరియర్, పలు రకాల ఈ– కామెర్స్ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ఈ కో–ఆర్డినేషన్ మీటింగ్ నందు ప్రస్తుత పరిస్థితులలో పార్సిల్స్, కొరియర్,ఈ– కామెర్స్ ద్వారా నార్కోటిక్ డ్రగ్స్ రవాణా అవుతున్న తీరును తెలియజేస్తూ , వాటిని అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (NCB) అధికారులు,నగర పోలీసు అధికారులు పలు పి.పి.టి ల ద్వారా వివరించి, అవగాహన కలిగించడం జరిగినది. ఈ సందర్భముగా సిపి గారు మాట్లాడుతూ, సభాముఖముగా తన ఫోన్ నంబరు 7995095799 తెలియజేస్తూ, మీ ప్రాంతాలలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే ఈ నెంబరుకు తెలియజేయండి, మీ ఫిర్యాదు తీసుకోకున్న, మీకు న్యాయం జరగకపోయినా తెలియజేయండి, మీకు ముఖ్యముగా ఈ నెంబరు ఇవ్వడానికి కారణం, మీ వద్దకు పార్సిల్ రవాణాకై వచ్చిన వ్యక్తిపై, పార్సిల్ పై లేదా ఆ వ్యక్తి ప్రవర్తనపై అనుమానం వచ్చినా, పార్సిల్ బుక్ చేసిన వ్యక్తి లేదా పంపుతున్న వ్యక్తుల చిరునామా పై గానీ అనుమానం కలిగితే వెంటనే నేను తెలియజేసిన నంబరుకు గానీ , సంబంధిత డిసిపి లకు గానీ, ఏసిపి లకు గానీ, స్టేషన్ సీఐ లకు గానీ తెలియజేయండి, ఎందుకంటే మా రెగ్యులర్ దాడులలో ఏవైనా డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలను గుర్తిస్తే మీ పై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది, గత కొన్ని సంఘటనలలో పలు పార్సిల్స్, కొరియర్,ఈ– కామెర్స్ సంస్థల సిబ్బంది కొందరు డ్రగ్స్ అక్రమ రవాణాలో భాగస్వామ్యం అయి ఉండడం జరిగినది, అందుకే ఆయా పార్సిల్స్, కొరియర్,ఈ– కామెర్స్ సంస్థలు నిర్లక్షముగా ఉండకుండా పూర్తి అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యముగా ఈ పార్సిల్స్, కొరియర్,ఈ– కామెర్స్ సంస్థల ద్వారా అక్రమము గా రవాణా కాబడుతున్న వాటిలో డ్రగ్స్ ఉండవచ్చు లేదా చోరీ కాబడిన సొత్తు ఉండవచ్చు, పలు రకాల యాసిడ్లు, పాయిజన్స్ ఉండవచ్చు, బాంబు పేలుళ్లకు ఉపయోగించే పదార్ధాలు లేదా ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించే వస్తువులు ఉండవచ్చు, అందుకే నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వారు సూచించిన రెడ్ ఫ్లాగ్ సూచికలను పాటించాలని సూచించారు.

అక్రమ రవాణా కు రెడ్ ఫ్లాగ్ సూచికలు:

బుకింగ్ చేసిన వ్యక్తి అనుమానిత దేశాల నుండి చేసిన యెడల. అస్పష్టమైన మరియు అసంపూర్ణ చిరునామాలు ఉన్న యెడల. బుకింగ్ వ్యక్తి యొక్క ID రవాణాదారు ప్రకటించిన ID సరిపోలని యెడల. ఒరిజినల్ IDని అందించడంలో వైఫల్యం చెందిన యెడల. అస్పష్టమైన / చదవలేని ID ఉన్న యెడల. తరచుగా రవాణా చేసేవారు. డిక్లేర్డ్ అడ్రస్ మరియు బుకింగ్ స్థలం మధ్య చాలా దూరం ఉన్న యెడల. షిప్పింగ్ ఖరీదుతో పోలిస్తే డిక్లేర్డ్ వస్తువుల ధర తక్కువగా ఉన్న యెడల. రవాణాదారు లేదా రిసీవర్ అందించిన మొబైల్ నంబర్లు అసంపూర్ణంగా ఉన్నా లేదా క్రాస్ చెక్ చేయబడలేకున్నా. కంటెంట్ వాటి యొక్క వివరణతో సరిపోలడం లేకున్నా. పార్సిల్ కాబడిన వస్తువులు గమ్యస్థానంలో సులభంగా అందుబాటులో ఉన్నట్లు ఉన్నా. విదేశాలలో కూర్చొని కన్ సైనర్ల నుండి కాల్స్‌పై పార్సెల్‌లు బుక్ చేయబడేవి. అసాధారణ ప్యాకింగ్–ట్యాపింగ్, కుషనింగ్, ప్యాకింగ్ మెటీరియల్ మొదలైనవి. ప్యాకింగ్ మెటీరియల్ యొక్క బరువు షిప్పింగ్ చేయబడే వస్తువు కంటే అసాధారణంగా ఎక్కువగా ఉంటుంది మరియు వస్తువు కంపెనీ ప్రకటించిన ప్రామాణిక బరువు కంటే ఎక్కువ బరువు ఉంటుంది. పైన తెలిపిన వాటి యందు మీకు (పార్సిల్స్, కొరియర్,ఈ– కామెర్స్ సంస్థలు) అనుమానం రావచ్చు, మేము పలు కేసులలో దర్యాప్తు చేసినప్పుడు బుకింగ్ కౌంటర్స్ లో సిబ్బందికి సరైన నైపుణ్యం, శిక్షణ లేకపోతే అక్రమ రవాణకు అవకాశం ఉంటుంది, కావునా సిబ్బందికి తగు శిక్షణ ఇవ్వాలి, అక్రమ రవాణా గుర్తించడం కోసం సిబ్బందికి రెగ్యులర్ గా శిక్షణ ఇస్తే, ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తే ఈ అక్రమ రవాణా పూర్తిగా తగ్గుముఖం పడతాయి. అదేవిధముగా చోరీ సొత్తు అక్రమ రవాణా కాకుండా ఉండేందుకు పార్సిల్స్, కొరియర్ సంస్థలకు నగర పోలీసు వారి మార్గదర్శకాలు: ఖచ్చితమైన ID ధృవీకరణ చేయడం.

వివరణాత్మక ప్యాకేజీ సమాచారం కలిగి ఉండడం రియల్–టైమ్ ట్రాకింగ్ సిస్టమ్స్ భద్రతా స్క్రీనింగ్ మరియు తనిఖీ ఉద్యోగుల శిక్షణ మరియు అవగాహన లాఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహకారం పార్సిల్ తీసుకొనే లేదా ఇచ్చే వ్యక్తిపై యెటువంటి అనుమానం కలిగినా మీ సిబ్బంది వారితో గొడవపడకుండ పోలీసులకు సమాచారం ఇస్తే, పోలీసు వారు నార్కోటిక్ స్నిఫర్ డాగ్ తో అక్కడకు చేరి, వస్తువులను తనిఖీ చేసి వారి తప్పించుకునేందుకు ఆస్కారం లేకుండా నిందితులను పట్టుకోవడం జరుగుతుంది. మీ సంస్థలు, మన నగర పోలీసు,నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో పూర్తి సమన్వయం తో పనిచేస్తే ఈ డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణా ను పూర్తిగా అరికట్టగలము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపి గారితో పాటుగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో జోనల్ డైరెక్టర్ శ్రీ సచిన్ గొర్పడే,ఐ.పి.ఎస్., గారు , డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ టి.జి. వెంకటేష్, ఐ.ఆర్.ఎస్., గారు నగర డి.సి.పి–01, డి.సి.పి–02 ,డి.సి.పి(క్రైమ్స్), నగర ఏ.డి.సి.పి లు,ఏ.సి.పి లు పాల్గొనడం జరిగినది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ :::::: లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం నాడు నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు పరీక్షలను నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ దేవత్ పల్లి గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా 90 మందికి ఉచిత నేత్ర వైద్య చికిత్సలు నిర్వహించామని అందులో 14మందికి శాస్త్ర చికిత్స చేయాల్సిందిగా నిర్ధారించారని ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సేవలను గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని అని ఆమె అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ద్వారా పరీక్షలు నిర్వహించి వేలాది మందికి కంటి చూపును అందించింది అని తెలిపారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న వారికి కంటికి సంబంధించిన మందులను పంపిణీ చేశారు. వారితోపాటు నారని బాలమణి,వనం ఎల్లమ్మ, రామాచారి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత మూటగట్టుకుంది



రావాల్సిందని, కానీ.. కొన్ని కారణాల వల్ల రాలేకపోయామని తెలిపారు. ప్రస్తుతం పార్టీకి సానుకూల వాతావరణం ఉందన్నారు. మహారాష్ట్రలో బీజేపీ సాధించిన ఘనవిజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని, తెలంగాణలో కూడా అఖండ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే కృషి చేయాలని సూచించారు. కలిసికట్టుగా, ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నారు. ఏక్ హైతో సేఫ్ హై అన్న నినాదం మహారాష్ట్రలో పార్టీని విజయపథంలో నడిపించిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధానమంత్రి ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే తప్పులపై అప్రమత్తంగా ఉండాలని, సర్కారు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను గట్టిగా ప్రతిఘటించాలని నిర్దేశించారు. మరోవైపు అభివృద్ధి ఎజెండాతో ప్రజల వద్దకు వెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేయాలని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన అన్ని పెండింగ్ పథకాలు, నిధులు మంజూరు చేసేలా చూడాలని, అదే సమయంలో వాటి గురించి తమకు ముందే తెలియజేసి ప్రజలకు వివరించే అవకాశం కల్పించాలని తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రధాని మోదీకి చెప్పినట్లు సమాచారం. కాగా, తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస‌ల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుంది. కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారు" మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. .ప్రధానితో భేటీ వివరాలను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడిస్తూ.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పనిచేయాలని, ప్రభుత్వంతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషిచేయాలని మోదీ సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. డిసెంబరు చివరి నాటికల్లా.. పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తవుతాయని, ఆ తర్వాత పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని అన్నారు.

**సమస్యలపై ప్రశ్నిస్తే.. వ్యక్తిగతంగా దాడులు: కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన కూడా కేసీఆర్ పాలనలాగే ఉందని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు, వ్యక్తిగత దాడులు, అక్రమ కేసులు, గాలిమాటలు తప్ప.. ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందేమీ లేదన్నారు. బుధవారం కిషన్‌రెడ్డి తన అధికారిక నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'నేను సమస్య గురించి మాట్లాడితే.. కిషన్ రెడ్డి డీఎన్ఏ ఏంటని అడుగుతున్నారు. నా డీఎన్ఏ.. బీజేపీ డీఎన్ఏ. మీలా పది పార్టీలు తిరిగిన డీఎన్ఏ కాదు' అని అన్నారు. అప్రజాస్వామిక భాష మాట్లాడటాన్ని కేసీఆర్ ప్రవేశపెడితే.. రేవంత్ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరమైన ఆరోపణలు, ప్రత్యారోపణలతో తెలంగాణ నష్టపోతోందన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు. రాష్ట్రంలోని సమస్యలను పరిష్కరించకుండా వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో డిసెంబరు 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కొమురం భీం జిల్లాలో.. శైలజ అనే విద్యార్థిని ఆహార కల్తీతో చనిపోతే ముఖ్యమంత్రి కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు, వ్యక్తిగత దాడులు.. అసాధ్యమైన అంశాల్లో.. ప్రజలను మభ్యపెట్టేలా పనులు చేయడంలో కేసీఆర్, రేవంత్ ఇద్దరూ ఇద్దరేనని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు చట్టాలకు తూట్లు పొడుస్తున్నాయన్నారు.

# జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు చల్లబొట్ల వెంకట్రాంరెడ్డి మృతి పట్ల మట్టిమనిషి, జర్నలిస్టుల సంతాపం



మిర్యాలగూడ నవంబర్ 27:– (వార్త మిర్రర్) పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతుడు, కళాశాల బోధకుడు, కబడ్డీ క్రీడాకారుడు ఉన్నతుడు, ఉత్తముడు చల్ల బొట్ల వెంకట్రాంరెడ్డి చిన్న వయసులో అనారోగ్యంతో మరణించడం బాధా కరమని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, కలిమెల నాగయ్య, ప్రభ వెంకన్న, ఎండీ.అస్లం, ఎం.దాసు, జె.లక్ష్మణ్ యాదవ్, ఆయూబ్, వాడపల్లి రమేష్, నాజిముద్దిన్, మంద సైదులు, ఎన్.నరేందర్ రెడ్డి, బాలాజీ, రామకృష్ణ, యాదగిరి, రమేష్, నాగాచారి, అశోక్, వి.మహేష్, సుమన్ లు ఆన్నారు.న్నారు. పాత్రికేయుడుగా మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతం లో పనిచేసి అనేక విషయాలు వెలికి తీసాడన్నారు. నల్లగొండ జిల్లాకు జరిగిన నష్టాల గురించి అనేక కథనా లు రాసి వాటి పరిష్కారాలకు కృషి చేసాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడన్నారవ్. జెఎసి ఇచ్చిన పిలుపులను విజయవంతం చేసాడన్నారు. కబడ్డీ క్రీడాకారుడుగా ఎందరినో తీర్చి దిద్దాడన్నారు. కళాశాలా బోధకుడిగా విద్యార్థులను ఉత్తమ విద్యావంతులుగా తీర్చి దిద్దాడన్నారు. విద్యావంతుల వేదిక సభ్యుడిగా ప్రజలను చైతన్యం చేసాడన్నారు. ప్రజా నాయకుడిగా ప్రజలతో మమేకమై ప్రజలతో కలిసి పని చేసాడన్నారు. కెతన ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా అనారోగ్య%శీ%తో అకాల మరణం చెందిన వెంకటరామ్ రెడ్డి కి ఘన నివాళులర్పించారు.



# సర్వేల్ గురుకుల పాఠశాల నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### దివిస్ లేబరేటరీ వారి సౌజన్యంతో సర్వేలు గురుకులానికి చేయూత

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 27:( వార్త మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామంలో నూతనంగా నిర్మించిన గురుకుల పాఠశాలను బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.అదే విధంగా దేశంలోనే మొట్ట మొదటిదైన సర్వేలు గురుకుల పాఠశాలకు దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం చేయూతనందించింది. ఆ గురుకులానికి రూ.1 ఒక కోటి విలువైన డ్యూయల్ డెస్కులు,మంచాలు,పరుపులు,బ్లాంకెట్లు,డైనింగ్ టేబుళ్లు,ప్రయోగశాల పరికరాలు,గ్రంథాలయం టేబుల్లు,బీరువాలు ఉపాధ్యాయులకు అవసరమైన టేబులు కుర్చీలు,ఇతర పరికరాలు బహుకరించారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి ఈ గురుకుల పాఠశాలకు రూ 1ఒక కోటి విలువైన పరికరాలను సమకూర్చామని దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు.సర్వేలలోని తెలంగాణ గురుకుల పాఠశాల భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి పాఠశాలకు అప్పగించారు.దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలో భాగంగా సర్వేలు గురుకులానికి చేయూతనందించినందుకు ఎమ్మెల్యే అభినందించారు.తాను కోరగానే స్పందించి సహాయం అందించినందుకు దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మత్తు' వదలాల్సిందే

అమరావతి, నవంబరు 27 : ఎవరు గంజాయి సాగు చేసినా... సరఫరా చేస్తూ పట్టుబడినా.. మత్తు పదార్థాలు విక్రయించినా కటకటాలు లెక్కపెట్టాల్సిందే. అంతేకాదు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరం కావాల్సిందే! ఆంధ్రప్రదేశ్‌లో గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైన కూటమి సర్కారు... దీనిపై బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. అన్ని వర్గాలను ఇందులో భాగస్వాముల్ని చేసి 'ఈగల్' ద్వారా మత్తు మహమ్మారిని శాశ్వతంగా నాశనం చేయాలని నిర్ణయించుకుంది. వైసీపీ హయాంలో 'దేశ గంజాయి రాజధాని'గా రాష్ట్రంపై పడిన ముద్రను తొలగించే దిశగా కఠిన చర్యలు చేపడుతోంది. ఈ దిశగా ఇప్పటికే ఉత్తరాంధ్రలో గంజాయిపై ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన మంత్రులు లోకేశ్ (విద్య), సత్యకుమార్ (వైద్య), గుమ్మిడి సంధ్యారాణి (గిరిజన సంక్షేమ), కొల్లు రవీంద్ర(ఎక్సైజ్)లతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. మన్యంలో గంజాయి సాగు నుంచి బయట వినియోగం వరకూ చర్చించిన మంత్రులు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా... గంజాయి సాగు, సరఫరా, విక్రయంలో పాల్గొనే వారిపై కేసులు పెట్టడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించారు.

**'ఈగల్' కన్ను...**

గడచిన ఐదు నెలల్లో ఉత్తరాంధ్ర పోలీసులు గంజాయి కట్టడికి తీసుకుంటున్న చర్యలను హోం మంత్రి అనిత వివరించారు. అతి త్వరలో కార్యాచరణ ప్రారంభించబోతున్న యాంటీ నార్కోటిక్ ఫోర్స్‌కు ముఖ్యమంత్రి 'ఈగల్' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. 450మందికి పైగా వివిధ స్థాయి పోలీసులు ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో గంజాయి, మత్తు పదార్థాల కట్టడికి రంగంలోకి దిగబోతున్నట్లు చెప్పారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై సమాచారం ఇచ్చేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972ను అందుబాటులోకి తెస్తామన్నారు. కచ్చితమైన సమాచారం ఇచ్చే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని... తగిన పారితోషికం కూడా ఇస్తామని చెప్పారు. గంజాయి సాగు నుంచి గమ్యం చేరేవరకూ రవాణాదారులు ఉపయోగించే మార్గాలపై పూర్తి నిఘా పెడతామని... దీనికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు, డ్రోన్లనూ వాడతామని చెప్పారు. జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ, ట్రాకింగ్ సిస్టమ్, ఏఐ ఆధారిత సీసీ కెమెరాల నిఘా, ఫేషియల్ రికగ్నైజేషన్, ప్రొఫైలింగ్, సోషల్ మీడియా మానిటరింగ్, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి కట్టడి చేస్తామన్నారు.

**ఆ మాటే వినిపించొద్దు...**

అభివృద్ధితోపాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వంలో గంజాయి మాటే వినిపించకుండా ఉండాలంటే మత్తు మహమ్మారి జోలికి వెళ్లే వారికి సంక్షేమ పథకాలు రద్దు చేయడం సరైనదని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు గంజాయి బారిన పడుతున్న నేపథ్యంలో... విద్యా సంస్థల్లో పదిమందితో 'ఈగల్' కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులతో పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయి నియంత్రణలో ఆశా వర్కర్లు, మహిళా సంఘాలు, గ్రామ కమిటీల సేవలనూ ఉపయోగించుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. మత్తు పదార్థాల వినియోగానికి



## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన డీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 27... నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ ఆర్ ను ( డిజె ఎస్) దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, (డిజె కెవి)దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర ఇంచార్జ్ బొజ్జ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొజ్జ రమేష్ ఎమ్మెల్యేతో ప్రజా సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ డి జె ఎస్ మైనారిటీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మజీద్, ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, రవి సంజయ్ పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి

### రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేటు కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్

### విద్యను నిర్లక్ష్యం చేయకండి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని మరియు స్కాలర్షిప్ ఫీజులు పెంచాలని మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందుల తో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. అదేవిధంగా ఈ స్కాలర్షిప్పులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబానికి సంబంధించిన విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి మేల్కొంటుంది కాబట్టి అలా జరగకుండా తక్షణమే స్కాలర్షిప్ ఫీజులను పెంచి విద్యార్థులను చదువుకు దగ్గర చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన విద్య అందాలి అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు రావలసిన నిధులను నిర్లక్ష్యం చేయకూడదనరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కాబట్టి తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేసి అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజులను పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిం చాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి, రామారావు, నాగయ్య భాస్కర్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు టీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధుల సన్మానం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 27:ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి జన్మదినం సందర్బముగా బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం నాచారం ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నర్సింహులు,యవాపురం రవి,జిల్లా కోశాధికారి బెల్దే అశోక్,సభ్యులు కె.వెంకట్,రామచంద్ర మూర్తి,డి.కిరణ్ కుమార్ రావు,డి.శ్రీనివాసరావు,నిరంత్,దాసారం శ్రీనివాస్,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోజు రోజుకి పెరిగిపోతున్న మధుమేహ బాధితులు- జీవన శైలి మార్పులతో నియంత్రణ సాధ్యం

### రోజూ తప్పనిసరిగా వాకింగ్ చేయాలని ఆరోగ్య నిపుణుల సూచనలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) భాగ్యనగరంలో రోజురోజుకు మధుమేహం (షుగర్)తో బాధపడుతున్నవారి సంఖ్య పెరిగిపోతోంది. ఆధునిక సౌకర్యాలతో మారిన జీవన శైలి, ఆహార అలవాట్లు వంటివి దీనికి కారణం అవుతున్నాయని ఆరోగ్య నిపుణులు తేల్చి చెప్తున్నారు. మధుమేహం బారినపడినవారు..జీవన శైలిలో కాస్త మార్పులతో దానిని నియంత్రణలో ఉంచుకోవచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా రోజూ తప్పనిసరిగా వాకింగ్ చేయాలని స్పష్టం చేస్తున్నారు. దీనికి సంబంధించి ఎంత సేపు నడవాలి, ఎలా నడక సాగించవచ్చనే దానిపై కొన్ని సూచనలు చేస్తున్నారు.మధుమేహ బాధితులు రోజూ తప్పనిసరిగా కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేయాలని... దానితో రక్తంలో గ్లూకోజ్ నిల్వలు నియంత్రణలో ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

# డిసెంబర్ 2 న బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు బుధవారం సుందరయ్య భవన్లో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎన్ఎస్పీ గ్రౌండ్లో జరుగుతుందని ఈ సభకు నల్గొండ పట్టణం నుండి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. 3,4 తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై చేయాల్సిన పోరాటాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నల్గొండ పట్టణం నుండి బహిరంగ సభకు 500 టు వీలర్ బైక్ ర్యాలీ వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,గుండాల నరేష్, మారగొని నగేష్ , ఎగ్బాల్ సాజిద్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం

### 30న టిడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం మహాసభ



కాప్రా,వార్తా మిర్రర్,నవంబర్ 27:జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూజర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మాత్రమే అని జాతీయ కౌన్సిల్ సభ్యులు వేంపల్లి పద్మారెడ్డి అన్నారు.ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.బుధవారం మేడ్చల్ జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల రక్షణ బాధ్యతగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తున్నదని, యూనియన్ లో చిన్న,పెద్ద భేదం లేకుండా ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం,సమానత్వం కల్పిం చడం జరుగుతుందని అన్నారు.మేడ్చల్ జిల్లా టిడబ్ల్యుఎఫ్ కోశాధికారి బెల్ది అశోక్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభ కుషాయిగూడ లో జరుగుతుందని,ఈ మహాసభలో గత కార్యక్రమాలు సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకుంటామని నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం లోని జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నర్సింహులు, యావపురం రవి,సభ్యులు కె.వెంకటేష్, రామచంద్రమూర్తి,డి.శ్రీనివాసరావు,నిరంత్ పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసిల్దార్ కి బిజెపి నాయకుల వినతి

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 27 :

మల్లాపూర్ మండల తహసిల్దార్ ఎల్ వీర్ సింగ్ కి మండల బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేశారు. మండలానికి చెందిన ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీపై కమిటీ వేసి పలు రకాల కారణాలతో కాలయాపన చేస్తున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇప్పటికీ అమలు కాని మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, యువ వికాసం, నిరుపేదలకు ఇస్తానన్న రేషన్ కార్డులు ఈ అంశాలను తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి చేరాలని కోరారు లేనిపక్షంలో ఈ అంశాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లవంగ శివ పట్టణ అధ్యక్షులు ముష్కరి రాజ్ కుమార్ పాల్గొన్నారు



## సీఎం సోదరుని కూతురు వివాహానికి హాజరైన డా.. ఇటికాల పురుషోత్తం... కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 27... శంషాబాద్ లోని జీఎంఆర్ అరేనాలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుని కుమార్తె వివాహం బుధవారం జరింగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ డాక్టర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యే బండారిని సన్మానించిన వంజరి

కాప్రా,వార్తా మిర్రర్,నవంబర్ 27:ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి మీర్పేట్ హెచ్.బి కాలనీ బిఆర్ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ స్టాండింగ్ కౌన్సిల్ పెంచాల సురేందర్రావు,సింగం రాజు,మహేష్ గౌడ్,జంపాల్ రెడ్డి, కుమారస్వామి ,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 29వ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

### జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేయడంతోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ అన్నారు నవంబర్ 29న నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న వివక్ష, సమస్యలకు పరిష్కారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే అని ఆనాడు టీడీపీలోతనకున్న పదవులన్నింటిని వదిలేసి బీఆర్ఎస్ ను స్థాపించారని ఆయనన్నారు. కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు డిమాండ్ తో అటు కేంద్ర మంత్రి పదవులను, ఇక్కడ రాష్ట్రంలో మంత్రి పదవులను కూడా వదిలేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి మాట మార్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా కేసీఆర్ నవంబర్ 29, 2009 లో ఆమరణ నిరాహార దీక్షకు దిగారన్నారు. కరీంనగర్ నుండి దీక్ష చేయడానికి సిద్దిపేటకు బయలుదేరిన కేసీఆర్ ను అలుగునూరు వద్ద అరెస్ట్ చేసి ఖమ్మం అక్కడి నుండి నిమ్స్ కు తరలించారు.హాస్పిటల్ లోనే 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారు.కేసీఆర్ దీక్షతో యూనివర్సిటీ విద్యార్థి లోకం, మేధావులు,ఉద్యోగులు తెలంగాణ సబ్బండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాయని, కేసీఆర్ దీక్షా ఫలితంగానే డిసెంబర్ 9 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చిందని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గుర్తు చేశారు. అందుకే రాష్ట్ర ఏర్పాటులో జరిగిన పరిణామాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ నెల 29 న దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## బీఆర్ఎస్వి నాయకులను వెంటనే విడుదల చేయాలి... బివేల్పుకొండ వెంకటేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27 .... శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్వి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు వేల్పుకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా సందర్భంగా పోలీసులు పలువురిని అరెస్టు చేయడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా వేల్పుకొండ వెంకటేష్ మాట్లాడుతూ గురుకులాల్లో కలుషిత ఆహారంతో 50 మంది విద్యార్థులు మరణించినా ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంద న్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్షేమ భవన్‌ను ముట్టడించి, ధర్నా చేసిన బీఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం చాలా దుర్మార్గం అని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వేల్పుకొండ వెంకటేష్ ఆరోపించారు, అరెస్టు చేసిన మా విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నూతన జిల్లా విద్యాశాఖాధికారి కి ఘన సన్మానం

### భగవద్గీత ప్రదానం చేసిన ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27

జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కెలావత్ రాము నాయక్ కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కేలావత్ రాము మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ, సంద రాజేందర్, శ్రీకాంత్, సయీద్ పాషా, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ -1 న ఆదివారం
## పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికలు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27

డిసెంబర్ -1 ఆదివారం రోజున ఉదయం పది గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలో గల గీతా విద్యాలయ మీటింగ్ హాలులో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (1927) జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం రాష్ట్ర అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా, సహాధ్యక్షులు నాగుల బిక్షపతి ల సమక్షంలో నిర్వహించనున్నట్లు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దండె రాజేందర్, వేల్పుల స్వామి యాదవ్ లు తెలిపారు. జిల్లా శాఖ కమిటి గడువు రెండు సంవత్సరాలు పూర్తయి మూడు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా, రాష్ట్ర శాఖ తీర్మానం మేరకు నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో గల స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు, హిందీ ఉపాధ్యాయులు, వివిధ మండలాల, జిల్లా బాధ్యులు అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## ప్రైవేట్ ఆసుపత్రులు
## ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్వహించుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27

రాయికల్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్వహించుకోవాలని ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ టైం లో సమర్పించిన డాక్యుమెంటేషన్ డాక్టర్స్ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ , హెచ్ఈవో సాగర్ రావు , సూపర్వైజర్ శ్రీనివాస్, శ్యామ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## చెరువులో చికెన్ వ్యర్థాలను వేసే వారిపై చర్యలు తీసుకోవాలి
## పలనాధికారికి గ్రామస్తుల వినతి

మిర్యాలగూడ , నవంబర్ 27:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో చికెన్ వ్యర్థ పదార్థాలతో చేపల చెరువులకు వాడుతూ మనుషులు, పశువులకు అనారోగ్య సమస్యలతో వ్యాపారం చేస్తున్న మాఫియాని అరికట్టాలని మిర్యాలగూడ మండల వాసి మూడవత్ జగన్ నాయక్ సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకి బుధవారం వినతిపత్రం సమర్పించారు. మిర్యాలగూడ మండలంలో రుద్రారం అనే గ్రామంలో చేపల చెరువులో చికెన్ షాప్ లో నుండి చికెన్ వ్యర్థ పదార్థాలు ఏవైతే ఉన్నాయో వాటిని తీసుకెళ్లి కొంతమంది వ్యాపారస్తులు చేపల చెరువులో వీటిని కలుపుతున్నారు ఆ వ్యర్థాలతో పెరిగిన చాపలు ప్రజలు తినడం వల్ల,వారికి వ్యాధులు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఆ వ్యర్థాల ద్వారా వచ్చే దుర్వాసనకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి. ఆ చెరువులో నీరు బోర్లలోకి రావడం వల్ల మనుషులు, పశువులకు అనారోగ్యానికి గురై ప్రాణ నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. ఈ మాఫియాని అరికట్టి మిర్యాలగూడ మండలంలోని రుద్రారం ప్రజలకు జంతువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మానవాళిగా మనందరి మీద ఉంది తక్షణమే దీనిని అరికట్టి న్యాయం చేయవలసిందిగా కోరుకుంటు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆఫీస్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకి వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలో సూర్య నాయక్, ఖురాన్, తరుణ్, పవన్ పాల్గొన్నారు



## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ
## ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 27

శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల మండల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా దీపాలు వెలిగించి కోటి దీపోత్సవం కార్యక్రమం ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య డాక్టర్ మంజుల ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీపీ కృష్ణారావు దేవాలయ కమిటీ గురుస్వాములు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు స్వామి, ఉప్పు ఆంజనేయస్వామి, పెద్దగోని రమేష్ గౌడ్ స్వామి, సుక్క సుదర్శన్ స్వామి, శ్రీను స్వామి, గుర్రం వెంకటేశం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు బొబ్బిళ్ళ సంధ్య, సువర్ణ, పోలోజు జయశ్రీ, సింగర్ కొండ శైలజ, మామిడి వెంకటమ్మ, పార్శి నికిత, జూకంటి రేవతి, తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27



జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ ఎన్నిక సందర్భంగా విచ్చేసిన టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘం ఆదేశాల ప్రకారము మంగళవారం రోజున అనగా 26 నవంబర్ రోజున జగిత్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు శ్రీ తూము రవీందర్ ఎన్నికల అధికారి మరియు గంగుల సంతోష్ కుమార్ మాజీ టీజీవో జగిత్యాల అధ్యక్షులు సమక్షంలో స్థానిక విశ్వకర్మ భవన్ ఫంక్షన్ హాలులో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సమిష్టి నిర్ణయంతో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కందుకూరి రవిబాబు ప్రధాన కార్యదర్శిగా మామిడి రమేష్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా అరిగెల అశోక్, కోశాధికారిగా గణేష్ లతోపాటు మొత్తం 20 మందితో కార్యవర్గం ఏర్పాటు చేయడం అయినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం తరఫున ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మరియు రాష్ట్ర నాయకులు శ్యామ్ ఉపేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శిరీష హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత టీజీవో సంఘం ఏర్పడిన నుండి ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఉద్యోగులకు రావలసిన అన్ని సదుపాయాలు రావాలని మరియు పెండింగ్ లో ఉన్న బిల్లులు, మెడికల్ బిల్లులు, పదవి విరమణ పొందిన వారి పెన్షన్ బిల్లులు అన్నీ కూడా సత్వరమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడమైనదని, ఇదే అంశాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని కూడా తెలిపారు. మేనిఫెస్టోలో ఏదైతే ఉద్యోగుల సమస్యల గురించి పరిష్కరిస్తామని ఎజెండాలో తెలిపినారో ఆ అంశాలను తూచా తప్పకుండా పరిష్కరించాలని ఈరోజు జరిగిన సమావేశంలో అందరూ అభిప్రాయబడినారు.ఉద్యోగుల హక్కులను కాపాడుట కొరకు రాష్ట్రంలోని 200 పైబడిన సంఘాలతో టి జేఏసీ ఏర్పాటు చేయడమైనదని, తప్పకుండా సమస్యల సాధనకు పోరాడుతామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న సమస్త గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ లదే హవా

**- నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు**

**- తనిఖీ శూన్యం ఆర్ఎంపీ లదే ఇష్టారాజ్యం**

**- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు**

కల్వకుర్తి నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-రోగులకు సకాలంలో ప్రథమ చికిత్స చేసి పెద్ద ఆసుపత్రులకు పంపాల్సిన ఆర్ఎంపి వైద్యులు హద్దులు దాటుతున్నారు.అనారోగ్యానికి గురైన వారిని సకాలంలో ప్రాథమిక వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సి ఉండగా కాసుల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యం ఆరోగ్య శాఖలోని అధికారుల అండదండలతో ఏకంగా చికిత్సలను కూడా ఆర్ఎంపీలు చేస్తున్నారు. వచ్చిరాని వైద్యంతో ఆర్ఎంపీలు చేస్తున్న పెద్ద స్థాయి వైద్యం కొన్నిసార్లు వికటించే ప్రమాదం ఉంది. ఫలితంగా ఎంతోమంది రోగుల ప్రాణాలు పోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.వ్యాధి జ్వరం ఆరంభ దశలో వచ్చేరాన్ని వైద్యంతో కాలయాపన చేస్తున్న ఆర్ఎంపీలు....రోగి పరిస్థితి విషమించగానే తమ చేతిలోకి మట్టి అంటకుండా పెద్ద ఆసుపత్రులకు పంపుతున్నారు.ప్రస్తుతం విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ ప్రమాదకరమైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి పరీక్షలు చేయించడమే కాకుండా వైద్యం కూడా అందిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు ఎంబిబిఎస్ స్థాయి వైద్యులు చేయాల్సిన వైద్యం అందిస్తున్న ఆయా జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.వైద్యశాఖ అధికారులు ప్రస్తుతం ఆస్పత్రుల వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఒకటి రెండు రోజులు ఆస్పత్రులు తనిఖీలు నిర్వహించిన జిల్లా అధికారులు ఒకటి రెండు చోట్ల హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగింది.ఆ తర్వాత అధికారుల




అండదండంతో మళ్లీ సీజ్ చేసిన క్లినిక్ సెంటర్లు పునప్రారంభించారు.ఆర్ఎంపీలనే నమ్ముకుని నడుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు ఆర్ఎంపీలని నమ్ముకుని నడుస్తున్న పలు ప్రైవేట్ హాస్పిటల్,స్కానింగ్ సెంటర్లు. ఆర్ఎంపీలని నమ్ముకొని మండలంలోని పలు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు నడుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు వైద్యులు కమిషన్లు ఇచ్చి మరి ఆర్ఎంపీలు తమ ఆసుపత్రులకే పేషెంట్లను రెఫర్ చేసేలా వ్యవహారం నడిపిస్తున్నారు.డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ల ఆధారంగా ల్యాబ్ టెస్టులు చేయాల్సిన నిర్వాహకులు ఆర్ఎంపీలు రిఫర్ చేసిన టెస్టులు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డయాగ్నస్టిక్ సెంటర్లు స్కానింగ్ సెంటర్లు ఆర్ఎంపీలు పంపే రోగులపై ఆధారపడి కొనసాగుతున్నావన్న విమర్శలు లేకపోలేదు. ఆర్ఎంపీల బాగోతాలు తెలిసిన వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్ఎంపీలు రెఫర్ చేస్తున్న పేషంట్లతోనే నడుస్తున్నాయంటే వైద్య వ్యాపారం ఆర్ఎంపీల చేతిలో ఏ స్థాయిలో కేంద్రీకృతమై ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నత వైద్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



## నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యునికి
## ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్

మిర్యాలగూడ , నవంబర్ 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు మల్లవరపు సత్యనారాయణ పక్షవాతంతో అనారోగ్య కారణంగా షాపు నడపలేనీ పరిస్థితిలో ఉండటం వల్ల అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడడం గమనించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆళ్లగడప గిరిధర్ నాయి సహకారంతో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నరసింహ లు కలసి నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారి సహకారంతో 16,500 రూపాయలను బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఇబ్బందులు కలిగినట్లయితే తమ దృష్టికి తీసుకు వస్తే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని, నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి ఎవ్వరికయిన ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నాయి బ్రాహ్మణులందరూ కలిసికట్టుగా ఉండాలని సంఘం అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో కేతపల్లి యాదగిరి, గోలి యాదగిరి, రాచమల్ల పెద్దవీరయ్య, రాయించు స్వామి, అలుగుబెల్లి వెంకట్, మహేశ్వరపు రవి, ఇటికాల సత్యనారాయణ, నేరేడు కొమ్మ వెంకన్న, మహేశ్వరపు నరేష్, మానియాస్, యాదగిరి, రామకృష్ణ, అశోక్ లు అందజేశారు.ఆర్థిక సాయం అందించిన పట్టణ కార్యదర్శి,కోశాధికారి సైదులు వెంకన్నలు నాయి బ్రాహ్మణ పట్టణ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## జాతీయ స్థాయిలో బీసీ కులగణనను చేపట్టాలి
### “మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే
### బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 27:- (వార్త మిర్రర్ ప్రతినిధి) -బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5, 6న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. బీసీల చలో ఢిల్లీకి సంబంధించిన పోస్టర్లను స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ కుల సంఘాలతో కలిసి విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ పేరుకే 50 శాతం పైగా బీసీల జనాభా ఉందని కానీ ప్రాతినిధ్యంలో మాత్రం 15 శాతం కూడా దాటడం లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్లన్ని అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారుతున్నాయని బీసీలకు ఎలాంటివి కూడా దక్కడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 2025 లో చేపట్టే జాతియ జనగణనలో బీసీ కులగణన చేయాలని, బీసీ జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ డిమాండు చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జి.నాగేశ్వరరావు యాదవ్, ఎస్.జయమ్మ, తిరందాసు విష్ణు, చేగొండి మురళి యాదవ్, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, మండలి సావిత్రి, దాశరాజు జయరాజు, శరత్, శ్రీధర్, తిరుపతయ్య, సురేష్, రమేష్ పాల్గొన్నారు



## బి ఎల్ అర్ ను అభినందించిన మాజీ సీఎం కేసీఆర్

కాప్రా,వార్తా మిర్రర్,నవంబర్ 27:తన పుట్టిన రోజు సందర్భంగా సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు.మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే బండారిని అభినందిస్తూ పండ్ల బొక్కె అందజేశారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



సంస్థాన్ నారాయణపురం నవంబర్ 27 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రం అల్లం దేవి చెరువు గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు. సుర్వి సురేష్ గౌడ్. గుండు అనిల్. నారాయణపూర్ గ్రామానికి చెందిన.చిలువేరు గణేష్ అయ్యప్ప స్వామి దీక్షలు చేస్తున్నటువంటి భక్తులకు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ శ్రీ మణికంఠ సన్నిధానం స్వాములకు అన్నప్రసాద వి తర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి సోమనబోయిన ఐలయ్య గురుస్వామి మరియు చిలువేరు జంగయ్య గురుస్వామి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గురుస్వామి దూసరి వెంకటేష్ గౌడ్ చిలువేరు సాయి బాబా ఏపూరి మహేష్ పందుల కార్తీక్ గౌడ్ బచ్చన గొని కిరణ్ మరియు సన్నిధానం స్వాములు కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




## బ్రూస్ లీ 84వ జన్మదిన వేడుకల్ని
## ఘనంగా నిర్వహించిన టైగర్స్ కుంగ్ ఫు కరాటే అకాడమీ

హయత్ నగర్ వార్త ప్రతినిధి (గణేష్ సాగర్) బ్రూస్ లీ 84వ జన్మదిన సందర్భంగా హయత్ నగర్, భాగ్యలత కు చెందిన,బ్రూస్ లీ నీ ఆదర్శంగా తీసుకొని కుంగ్ ఫు, కరాటే మహా మహామాహులని మట్టి కరిపించి ఆయుధం, లేకుండా కరాటే యుద్ధ కలను నేర్చుకోవడం వలన ఎంతో ఎత్తుకు ఎదిగిన ప్రపంచ, ప్రజలందరి ఆరాధ్యుడు,యోధుడు బ్రూస్ లీ యొక్క 84 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్, మాట్లాడుతూ చదువుతోపాటు మార్షల్ కూడా చాలా అవసరము ఉందని ఆరోగ్యము, క్రమశిక్షణ, ఆత్మరక్షణ శరీరకంగా,మానసికంగా దృఢత్వం పొందవచ్చు అని అన్నారు మంచి మేధస్సు గుండె ధైర్యము ఎంతగానో ఉపయోగపడుతుంది. మాస్టర్ ఎం శివ గౌడ్,కె బాలాజీ, తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, ప్రజలు ఈ వేడుకల్ని చూశారని తెలిపారు

## శభాష్ పోలీస్ ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని సిపిఆర్ చేసి కాపాడిన జగదేవపూర్ కానిస్టేబుల్ లింగం

### కానిస్టేబుల్ కి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు





వార్త మిర్రర్, సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27

ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న జగదేవపూర్ మండల కేంద్రంలో వంటేరు సందీప్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం,నివాసం జగదేవపూర్ అతను ఆర్థిక సమస్యలతో నిన్న ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ లింగం వెంటనే సమాచారం అందుకొని లొకేషన్ ద్వారా అతని ఇంటికి వెళ్లి ఇంటి డోరు పగలగొట్టి ఉరి నుండి కిందికి దించి అతను అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే సిపిఆర్ చేసి స్పృహ రాగానే గజ్వేల్ ఆసుపత్రికి వారి బంధువులతో కలిసి పంపించడం జరిగింది. అక్కడ ప్రథమ చికిత్స చేసి తదుపరి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉంది. లింగం కానిస్టేబుల్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్,గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి,కానిస్టేబుల్ లింగమును అభినందించారు.త్వరలో పోలీస్ కమిషనర్ అనురాధ చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## ఢిల్లీ యూనివర్సిటీ లో సెంట్రల్ కౌన్సిలర్ గా చౌటుప్పల్ యువకుడు మణికంఠ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 27

ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఎన్నికలలో సెంట్రల్ కౌన్సిలర్ పదవికి తెలంగాణ రాష్ట్రం నుంచి బరిలో నిలిచి భారీ మెజార్టీతో గెలిచిన చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధికి చెందిన బైరు మణికంఠ గౌడ్ ని ఈరోజు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు,ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,జాతీయ యువజన కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

### .ట్రాఫిక్ ఏసీపే సంపత్ కుమార్ పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 27 .ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు నల్లకుంట ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆపరేషన్ రోప్ లో భాగంగా ట్రాఫిక్ డిసిపి 3 అశోక్ పర్యవేక్షణలో ఏసిపి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి ప్రధాన రోడ్డు ఇరువైపులా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోప్ డ్రైవ్ చేశారు. బుధవారం రాత్రి రాత్రి 7 గంటలకు డీసీపీ –ట్రాఫిక్ అశోక్ సూచనల మేరకు, ఏసీపీ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో, నల్లకుంట, చిలకలగూడ,కాచిగూడ పోలీస్ స్టేషన్‌ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు మరియు నల్లకుంట సిబ్బంది సమక్షంలో ఫీవర్ హాస్పిటల్ నాలా వద్ద ఆపరేషన్ రోప్ నిర్వహించి ఫుట్‌పాత్ మరియు తొలగించారు.ఆనంతరం రోడ్డు పక్కన ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు.ఉల్లంఘించిన వారు తమ దుకాణాలను రోడ్లపై తిరిగి అమర్చవద్దని పోలీస్ లు హెచ్చరించారు. ఫుట్పాత్ ఆక్రమణ తొలగింపు లో నల్లకుంట ఇన్స్ పెక్టర్ రాంబాబు, ఎస్సై నిరంజన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు



## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని

### ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు కు ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం వినతి

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని మరియు స్కాలర్షిప్ ఫీజులు పెంచాలని మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందుల తో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేటు కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ స్కాలర్షిప్పులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబానికి సంబంధించిన విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి మేల్కొంటుంది కాబట్టి అలా జరగకుండా తక్షణమే స్కాలర్షిప్ ఫీజులను పెంచి విద్యార్థులను చదువుకు దగ్గర చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన విద్య అందాలి అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు రావలసిన నిధులను నిర్లక్ష్యం చేయకూడదనరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కాబట్టి తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేసి అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజులను పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి నాగయ్య భాస్కర్ మరియు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు

# కఠోర దీక్షతో గంగను భువికి రప్పించిన చరిత్ర భగీరథునిది

### భగీరథుని చరిత్ర నేటి సమాజానికి తెలియాలి

### రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్)

భూమండలంపై సర్వ జీవకోటికి ప్రాణాధారమైన గంగను ఒంటి కాలుపై కఠోరమైన తపస్సు చేసి దివి నుండి భువికి తీసుకువచ్చిన మహానుభావులు శ్రీ భగీరథ మహర్షి అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం దోమడుగు గ్రామంలో స్థానిక పటాన్చెరు శాసనసభ్యులు గూడెపు మహిపాల్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గూడెపు మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ భగీరథుని చరిత్ర నేటి సమాజానికి తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వేల సంవత్సరాల పాటు ఒంటి కాలుపై కఠోరమైన దీక్ష చేపట్టి పరమశివుని మెప్పించి గంగమ్మను దివి నుండి భువికి తీసుకువచ్చిన చరిత్ర భగీరథునిది అని అన్నారు. భగీరథుని వారసులుగా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సగరుల జీవితం నేడు కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భగీరథుని వంశమైన సగరులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా రాజకీయంగా విద్య, ఉపాధి పరంగా అవకాశాలు సన్నగిల్లి అన్ని రంగాలలో వెనుకబాటుకు నెట్టివేయబడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగరులను చైతన్యం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి తమ న్యాయమైన డిమాండ్ ను సాధించుకుంటామని ఆయన అన్నారు. భగీరథుని విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై మహనీయుల సరసన ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మంచినీటి పథకానికి మిషన్ భగీరథ అని నామకరణం చేసి చేతులు దులుపుకుంది తప్ప సగరులకు చేసిందేమీ లేదని



శేఖర్ సగర ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని జిల్లాలలో ఇలాంటి విగ్రహాలను ఏర్పాటు చేసి తమ జాతిని మరింత చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. స్థానిక దోమడుగు సగర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజశేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరి కిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రేఖబు మురళీకృష్ణ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య సగర, జిల్లా కోశాధికారి చిన్న అంజయ్య సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిండి శేఖర్ సగర, సంఘం నాయకులు తుక్కన్న సగర, శెట్టి రవి సాగర, రామ్ నారాయణ సగర, శివకుమార్ సగర, మల్లేశం సగర, కొవ్వూరి శ్రీనివాస్ సగర, గోని ప్రవీణ్ సగర, మహంకాళి నాగరాజు సగర, రాజు సగర, జనార్దన్ సగర, గణపతి సగర, రాచకొండ పండరి సగర, హనుమంతు సగర, రామోజీ పల్లి సాయిలు సగర, శ్రీనివాస్ సగర, ఉప్పరి సత్యనారాయణ సగర, నర్సింలు సగర, ధ్యాప రవి సగర తదితరులు పాల్గొన్నారు.



## థాయ్‌లాండ్ నుంచి విశాఖకు అత్యంత ప్రమాదకరమైన బల్లులు

విశాఖపట్నం వార్త మిర్రర్ అక్రమంగా తరలిస్తున్న అత్యంత ప్రమాదకరమైన బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. నీలిరంగు నాలుక కలిగిన బల్లులు 3, వెస్టన్ బల్లులు మూడింటిని స్వాధీనం చేసుకున్నారు..థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు అక్రమంగా వీటిని తీసుకొచ్చినట్టు అధికారులు గుర్తించారు. డీఆర్ఐ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో వీటిని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బల్లులను డీఆర్ఐ అధికారులు ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు.



## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ (మహిళలు) టోర్నమెంట్ ఎంపికైన ఆంధ్ర మెడికల్ కాలేజ్ విద్యార్థినిలు

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థినులు, 2022 బాచ్ కు చెందిన ఆర్. హెమ హర్షిణి మరియు 2024 బాచ్ కు చెందిన ఆర్. దీపిక కీర్తి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటి తరఫున సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ (మహిళలు) టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఎంపిక అయ్యారు. ఈ టోర్నమెంట్ 2024 డిసెంబరు 7 నుండి 10 వరకు మనిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మనిపాల్, కర్ణాటకలో జరుగనుంది.ఈ సందర్భంగా మా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చి రాజు మరియు డాక్టర్ ఆర్. సునీల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ స్పోర్ట్స్ వారు ఆర్. హెమ హర్షిణి మరియు ఆర్. దీపిక కీర్తి ని అభినందించారు. ఇది మెడికల్ విద్యార్థుల కోసం గొప్ప గౌరవం.



## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ ::::::

దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలో భార్యపై అత్యంత దారుణంగా భర్త దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. దేవరకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పడమటపల్లి గ్రామానికి చెందిన కిన్నెర బాలరాజు తన భార్య అయిన కిన్నెర అరుణపై కుటుంబ తగాదాలతో కొన్ని రోజులుగా జరుగుతున్నాయి. కుటుంబ తగాదాల్లో భాగంగా బుధవారం నాడు చికెన్ కట్ చేసే కత్తితో కిన్నెర అరుణపై దాడి చేయడంతో తీవ్ర గాయాలవడంతో ఆమెను హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన కిన్నెర అరుణకు కూతురు బాబు ఉన్నారని పోలీసులు తెలిపారు. గాయపడిన కిన్నెర అరుణ సోదరుడు ఇచ్చిన సమాచారం మేరకు బాలరాజు గత కొన్ని రోజులుగా అక్రమ సంబంధం విషయంలో గత కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆ నేపథ్యంలోనే కిన్నెర బాలరాజు తమ అక్క అయినటువంటి అరుణపై హత్యా ప్రయత్నం చేశారని వారు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని దేవరకొండ సిఐ నరసింహులు తెలిపారు.



## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

### ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ కళాశాలలో సభ్యత్వం నిర్వహించి కళాశాలల కమిటీలను ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని,వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటి ప్రభుత్వాని డిమాండ్ చేస్తోంది. నారయణ పేట మాగనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా, 920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు. ఈరోజు మరోసారి ఫుడ్ పాయిజన్ తో 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రికి చికిత్స పొందుతున్నారని వారికిమెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పై రివ్యూ నిర్వహించి ఇలాంటి తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం, నిత్యావసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఈద్ది రాములు,చరణ్,రాజేష్ సన్నీ,అంజి, విక్రమ్ వంశీ నందిని, శిరీష,శైలజ,గాయత్రి, మంజుల తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు పాల్గొన్నారు

## సమగ్రహా సర్వే 100 శాతం పూర్తికై ప్రజలు సహకరించాలి

### ఎంపిడీవో బి.సందీప్ కుమార్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 27తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చౌటుప్పల్ మండలంలో 98 శాతం పూర్తి జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో బి.సందీప్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 9వ తారీఖు నాడు ప్రారంభించిన సర్వే మొత్తం 103 మంది ఎన్యుమరేటర్లు 14482 వరకు ఇండ్లను సందర్శించి ఆయా కుటుంబాలకు సంబంధించి సమగ్రంగా సామాజిక ఆర్థిక ఉపాధి విద్యా రాజకీయ,కుల వివరాలకు సంబంధించినటువంటి అన్ని గుణానకాలను సేకరించడం జరిగింది అన్నారు. అందులో భాగంగా సమగ్ర సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయ్యింది. మండలంలోని గ్రామ పంచాయతీలలో ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా అదే విధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100 శాతం నమోదు కొరకు అందరూ కూడా సహకరించగలరు. ఇందులో మిగిలిన కుటుంబాలు ఎవరైనా దయచేసి మీ సంబంధింత గ్రామపంచాయతీ కార్యదర్శికి లేదా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి మండల పరిషత్ అధికారి కార్యాలయం 9281489557 ఫోన్ నెంబర్ ద్వారా లేదా ప్రత్యక్షంగా గ్రామపంచాయతీ కార్యాలయం సంప్రదించి మీ కుటుంబాన్ని సమగ్ర సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు...



## ఎక్స్ ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని డిఎంకు వినతిపత్రం

దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్టీ ట్రైబెల్ గురుకుల హాస్టల్ చెన్నారం పరిధిలోగల దేవత్ పల్లి గేట్ వద్ద ఎక్స్ ప్రెస్ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు కోసం హాస్టల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్. డా ,,బుర్రి .వెంకన్న ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి దేవరకొండ డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది..భారత రాజ్యాంగ దినోత్సవన్ని పురస్కరించుకుని ప్రజలకు ప్రజా రవాణా టీజీ ఆర్టీసీ మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ. రాష్ట్ర ప్రభుత్వం.ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా.రవాణా సేవలు అందిస్తున్నందుకు గాను తెలంగాణ ప్రభుత్వానికి.ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ కి. అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ డిఎం ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్ల రాములు, ఖండే ల వెంకన్న మేదరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.